*The Largest Circulated Telugu Literary Magazine*

జులై-ఆగస్టు, 2011

₹ 20

# సాహితీ స్రవంతి

సి.పి. బ్రౌన్ అకాడమి



ఈ సంచికలో...

- కవర్ స్టోరీ : స్వాతంత్ర్యోద్యమం
- 'కథకి నీరాజనం'2011లో ఎంపికైన అయిదు కథలు
- తెలుగు నామవిభక్తులు
- కొప్పరపు సోదర కవుల అవధాన కవిత్వం
- ఈ దశాబ్ది తెలుగు కథల్లో శైలి-భాష-యాస (2000-2009)
- డాక్టర్ వెలగా వెంకటప్పయ్య: 'ముఖాముఖి'
- మా మేస్టారు: మల్లంపల్లి సోమశేఖరశర్మ
- పఠన నాటకాలు-ప్రదర్శన నాటకాలు

సాహితీ స్రవంతి

Sahithi Sravanthi

సాహిత్య పత్రిక

సంపుటి : 3 సంచిక : 4

జులై- ఆగస్టు, 2011



గౌరవసంపాదకులు

శ్రీరమణ

సలహా మండలి

ఆచార్య చేకూరి రామారావు

డా॥ అక్కిరాజు రమాపతిరావు

ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి

శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి

ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

శ్రీ మల్లాది హనుమంతరావు

ఎడిటోరియల్ వింగ్

యం. సుబ్బారావు

వై. ఆనంద్

బి. సూర్యకాంతి

వి. అరుణాదేవి

పి. రాజేంద్ర వరప్రసాద్

ఎ. బంగారుబాబు

టి. రాజేంద్రప్రసాద్

ఆఫీస్ నిర్వహణ

ఎస్. పద్మజ (9912226079)

డేవిడ్ విల్సన్ (అడ్వర్‌టైజ్‌మెంట్స్) 9849324322



చందా

❖ విడి ప్రతి : ₹ 20 / US $ 6

❖ సంవత్సర చందా 1 సం॥ : ₹ 180 / US $ 30

(కొరియర్ చార్జీలతో) 2 సం॥ : ₹ 350 / US $ 57

3 సం॥ : ₹ 500 / US $ 80

చందా ఎం.ఒ/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా: సి.పి. బ్రౌన్ అకాడమి, 53, నాగార్జున హిల్స్, పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.

ఫోన్ : 040-23423188


# పత్రం పుష్పం

సౌందర్యానికి వసంతరుతువుని, జీవనాధారానికి వర్షరుతువుని చెప్పుకుంటాం. వర్షరుతువులో శివంతో పాటు సుందరం కూడా వుంది. ఇది సత్యం. అందుకే ఆదికవి నుంచి ఆధునిక కవిదాకా వర్షాన్ని వర్ణించకుండా నిగ్రహించుకోలేకపోయారు. **"వానా వానా వందనం"** అంటూ సినిమా కవులు వర్షాన్ని సమాదరించారు. శ్రీశ్రీ లాంటి అభ్యుదయ కవులు భిక్షువర్షీయసిని కవిత్వీకరించారు. తెలుగు రుతువులలో విశ్వనాథ పందిరిగుంజ మీది కాకిబొద్దుని గమనించారు.

**"అరుదగు తత్పయోద సమయంబున నొక్కట విస్తరిల్లె నం**
**బరమున నంబుద ధ్వనియు బల్వల భూముల..."**

అంటూ ఆదికవి ఆరణ్యపర్వంలో వర్షాకాలంలో ఆవిర్భవించే ధ్వనులను చిత్రించాడు. నన్నెచోడుడు కుమారసంభవం కావ్యంలో చలిగాడ్పుల ముసరుల మెయివలిగొని ధాత్రి పచ్చని కంబలి కప్పుకున్నట్టు వుందంటాడు.

**లలిత శ్యామల జలధర**
**కలిత చల తటిన్మతల్లికలు కదుజూడన్**
**వెలిగెడు రావణనంక**
**స్థలమున జరియించుచున్న జానకి వోలెన్.**

ఇది భాస్కర రామాయణంలోని వర్ణన. మబ్బులో మెరిసిన మెరుపు రావణుని అంకముపైని సీతలా వుందిట. ఇది వియోగబాధలో వున్న రాముని మనోస్థితిని ధ్వనింపచేస్తుంది. **"పశ్చిమంబున ఇంద్రచాపంబు వొడిచె"** అంటూ హరవిలాసంలో వర్షర్తువుని శ్రీనాథుడు మనోహరంగా వర్ణించాడు.

పోతన భాగవతంలో కల్పాంతాన కురిసిన వర్షాన్ని ప్రళయంగా వర్ణించాడు. "చెల్లెలి కట్టలను దాటి సీమల ముంచెన్" అంటూ కందాన్ని ముగించాడు. **చెలువుడు ప్రావృట్కాలుడు / పొలసిన పులకించు భూమి పులకము లనగా / మొలచి తలలెత్తి నిక్కుచు /సలలిత గతి జాలువారె సస్యములధిపా.** అని దశమస్కంధంలో పోతన నేలపై మొలిచే మొక్కల్ని వర్ణించాడు. ప్రబంధకవులెవరూ వర్షరుతువును వుదాసీనంగా వదలలేదు.

**చినుకు చిన్నునకు చీలిన చిన్నరేకుల**
**తోడ పద్మంబు లల్లాడ దొడగె**
**ధార ధారకు మావుతగిలిన చిగురుల**
**తోడ కొమ్మలు సొంపులోడ గడగె...**

ఇది రాయప్రోలు వారి "మేఘము" ఖండికలో నాలుగు పంక్తులు. ప్రాచీన శైలికి కొత్త రంగులు అద్దారు. మేఘము చివరంటాయిలాగే సాగుతుంది.

పద్యంపై సాధికారతగల గడియారం వేంకటశాస్త్రి తమ శివభారతంలో వర్షం "కుండపోతలవు ధారలతో జడివట్టె" దృశ్యాన్ని నీలితెరపైచి వీక్షించారు. దేవులపల్లి **"ప్రళయకాల మహోగ్రభయద జీమూతోరు/గళ ఘోర గంభీర ఫెళఫెళార్భటులలో మెరపేలా/అశని పాతమ్ములో నంబువేలా!"** అని కష్టాల కడలిలో ఆశాజ్యోతిని చూపి, అందుకు సాక్ష్యంగా వర్షనైజాన్ని వుదాహరించారు. కవికోకిల దువ్వూరి రామిరెడ్డి వసంతానికే కాదు వర్షానికి హర్షించారు. పదాలతో ప్రకృతి వర్ణచిత్రాలు రచించారు. వానవేళ పల్లెపట్టుల్ని హోయిహోయిగా వర్ణించారు.

ఎవరి దృష్టి వారిదన్నట్టు కుందుర్తి ఆంజనేయులు ఫ్రీవర్స్‌లో **"నగరంలో వాన"** దీర్ఘ కవితలో ఎన్నో నగర దృశ్యాలను కళ్లముందు నిలిపారు. వాన చినుకులు నేలకికట్టు దోమతెరలా వుందని బాలగంగాధర తిలక్ ఉపమించాడు. వానలో తడియనివారు వుండరు. వానపై వాక్యం రాయని కవీవుండదు. ఎందుకంటే వానలో శివం సుందరం వున్నమాట సత్యం.

– శ్రీరమణ

# తొలి పలుకు

**మా**నవ నాగరికత దశని మార్చింది చక్రం. ఒక కొండరాయిని మొయ్యడం కన్నా, దొర్లించడం సులువని ఆదిమానవుడు గ్రహించాడు. తరాలు గడిచే సరికి అదే చక్రంగా రూపుదిద్దుకుంది. ఇరుసులు, కందెనలు వచ్చాయి. బండి తయారైంది. రవాణా తేలికైంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకలోకి తీసుకురావడం ఒక విప్లవంగా సాగింది. దీనికి కూడా మూలం చక్రమే. ఒక చక్రం తిరిగితే చాలు- నూలు తయారవుతుంది, వస్త్రం సిద్ధమవుతుంది. మర తిరగలి ధాన్యాన్ని బియ్యం చేస్తుంది, గింజల్ని పప్పులుగా మారుస్తుంది. ఫంకాలు తిరుగుతాయి. ఢంకాలు మోగుతాయి. ఏ కర్మాగారమైనా చక్రం తిరగడంపైనే ఆధారపడి పనిచేస్తుంది. సైకిల్ నించి ఓడ విమానం దాకా చక్రాల మీదనే సాగుతాయి. చక్రం మానవ నాగరికతకు చిహ్నం. నిత్యకృత్యంలో అత్యంత కీలకం. రాజకీయంలో చక్రం తిప్పడం పరిపాటి. చక్రం అడ్డేయడం కూడా సాధ్యమే - ఎటొచ్చీ చేతిలో సుదర్శనం వుండాలి.

## వచ్చే సంచికలో ......

(సెప్టెంబర్-అక్టోబర్) ఎక్కువ పేజీలతో (సుమారు 160) దసరా దీపావళి స్పెషల్‌గా వెలువడుతుంది. కథకి నీరాజనంలో ఎంపికైన 18 కథానికలు యీ సంచికలో వస్తాయి.

ఇంకా బహుమతి వ్యాసాలు మూడు, యితర శీర్షికలు యథాతథంగా వుంటాయి.


# సాహితీ స్రవంతి

జులై-ఆగస్టు, 2011


## తరంగాలు


❖ కవర్ స్టోరీ : స్వాతంత్ర్యోద్యమం 7
❖ లెక్కకెక్కని మనుషులు ! (కథకి నీరాజనం) .... డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి 12
❖ ఈ దశాబ్ది తెలుగు కథల్లో శైలి-భాష-యాస (2000-2009) ... విహారి 16
❖ డాక్టర్ వెలగా వెంకటప్పయ్య 'ముఖాముఖి' ... డి. సుజాతాదేవి 22
❖ తెలుగు నామవిభక్తులు ... డాక్టర్ సంగనభట్ల నరసయ్య 27
❖ కమ్మి (కథకి నీరాజనం) ..... సమ్మెట ఉమాదేవి 34
❖ రచయిత్రుల కథానికలలో భాషాపరిణామము ... శీలా సుభద్రాదేవి 40
❖ వాంఛితం (కథకి నీరాజనం) ..... జీడిగుంట రామచంద్రమూర్తి 43
❖ తెలుఁగువారెవరు? ... వేదము వేంకటరాయ శాస్త్రి 48
❖ మారుతున్న తలరాతలు (కథకి నీరాజనం) ... బోయ జంగయ్య 53
❖ పఠన నాటకాలు-ప్రదర్శన నాటకాలు ... డాక్టర్ యు.ఎ. నరసింహమూర్తి 57
❖ ఆరుద్రకి నచ్చిన పద్యాలు ... 62
❖ కొప్పరపు సోదర కవుల అవధాన కవిత్వం... ... డాక్టర్ గుమ్మా సాంబశివరావు 64
❖ వినరా వేమా ! ... మహారా 70
❖ ప్రేమలీల (కథకి నీరాజనం) ... శ్రీపతి 72
❖ దీపం (అలనాటి కవిత) ... పి. రామకృష్ణారెడ్డి 78
❖ మా మేస్టారు: మల్లంపల్లి ... ... డాక్టర్ రాపాక ఏకాంబరాచార్యులు 80
❖ ప్రక్రియ (కొత్త కవిత) ... డాక్టర్ ఎన్. గోపి 84
❖ బ్రౌన్ జాబులు-సమకాలీన సమాజ దర్పణాలు... డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి 85
❖ "ప్రపంచీకరణ నేపథ్యంలో" తెలుగు భాషా బోధన ... ఆచార్య జె.వి. శాస్త్రి 89
❖ తెలుగు జాతి రత్నాలు ... 92
❖ సమీక్షా స్రవంతి 96
❖ పద్య స్రవంతి 98
❖ ఇంకా మధ్య మధ్య ఆసక్తికరమైన అనేక మినీశీర్షికలు...



'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమి వాటితో విధిగా ఏకీభవించాలన్న నిబంధన లేదు.



**సాహితీ స్రవంతి**
సి.పి. బ్రౌన్ అకాడమి, 53, నాగార్జున హిల్స్, పంజగుట్ట, హైదరాబాద్ – 500 082. (ఇండియా)